
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం
03 మార్చి 2026
పేజీలు : 8



# మాడుగులపల్లి మృత్యుఘోష

- మాడుగులపల్లిలో నరకప్రాయంగా మారిన ప్రయాణం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

## టోల్ వసూళ్లలో ఉన్న శ్రద్ధ.. స్థానికుల భద్రతపై లేదేం?






**మాడుగులపల్లి, మార్చి 2 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో సామాన్యుడి ప్రాణాలకు విలువే లేకుండా పోయింది అద్దంలాంటి నేషనల్ హైవేపై కార్లు, లారీలు దూసుకుపోతుంటే స్థానిక ప్రజలు మాత్రం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి వస్తోంది టోల్ ప్లాజాకు కేవలం అర కిలోమీటర్ దూరంలోనే ఈ దుస్థితి ఉన్నా, ఇటు అధికారులు కానీ, అటు ప్రజాప్రతినిధులు కానీ కనీసం కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృత్యుపాశంలా మారిన హైవే సర్వీస్ రోడ్డు లేకపోవడంతో స్థానిక వాహనదారులు, పాదచారులు హైవేపైకి రావాల్సి వస్తోంది. వేగంగా వచ్చే వాహనాల కింద పడి ఇప్పటికే ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ఇంకా ఎన్ని ప్రాణాలు బలి తీసుకుంటే ఈ సర్వీస్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిమ్మకు నీరెత్తినట్లు టోల్ యాజమాన్యం కిలోమీటర్ల కొద్దీ దూరంలో ఉన్న టోల్ ప్లాజా వద్ద పైసలు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ, స్థానిక ప్రజల భద్రతపై లేకపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం ఉండాల్సిన సర్వీస్ రోడ్డును గాలికి వదిలేశారు.

**ప్రజాప్రతినిధుల మౌనం ప్రజల శాపం**

ఓట్ల సమయంలో హామీలు కురిపించే నేతలు, ఇప్పుడు రోడ్డుపై రక్తం చిందిస్తున్నా పట్టించుకోకపోవడం శోచనీయం. నిత్యం ఈ దారి గుండా వెళ్లే అధికారులకు కళ్లు ఉండి కూడా చూడలేని స్థితిలో ఉన్నారా అని జనం నిలదీస్తున్నారు.మా ప్రాణాలు పోయాక రోడ్డు వేస్తారా లేక ఇప్పుడైనా స్పందిస్తారా అంటూ మాడుగులపల్లి ప్రజలు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. వెంటనే సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే టోల్ ప్లాజాను అడ్డుకుంటామని, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**హుజూర్ నగర్, మార్చి 02 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైతే ఎక్కువ మంది లేబర్ తీసుకొని పనులు పూర్తి చేసి మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడానికి సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ లో మధ్య గల అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, మొక్కలు నాటడం, పెయింటింగ్ పనులు, స్ట్రీట్ లైట్స్ మొదలైన అన్ని రకముల పెండింగ్ పనులు పూర్తిచేయాలని ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి సిద్ధార్థ, మిషన్ భగీరథ ఇ.ఇ. కరుణాకర్ రెడ్డి, హార్టికల్చర్ పిడి నాగయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్ కవిత ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఎస్ఐ అజ్మీరా రమేష్**

వార్తా లోపలి పేజీలో..

## నేటి విద్యార్థులే రేపటి పాలకులు

వార్తా లోపలి పేజీలో

## 22వ వార్డులో అంగన్వాడీ ఆకస్మిక తనిఖీ





**భువనగిరి మార్చి 02 (జనంసాక్షి):** భువనగిరి పట్టణంలోని 22వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రాన్ని 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలకు ఇస్తున్న పోషకాహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు అందించే ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బాలామృతం మరియు పౌష్టికాహారం అందిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అంగన్వాడీలకు నిధులు పెంచి మరింత మేలు చేసిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించడం పిల్లల పట్ల ఆయనకున్న శ్రద్ధకు నిదర్శనమని అన్నారు. త్వరలోనే సొంత అంగన్వాడీ భవనాల మంజూరుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు.అనంతరం ఓంకార్ యూత్ బిల్డింగ్ మరియు మహిళా భవనం నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ కోసం అధికారులను పిలిపించి స్థల పరిశీలన చేసి కొలతలు తీయించారు. కార్యక్రమంలో బుషపాక బిక్షపతి, కోళ్ల ప్రవీణ్, బట్టె వరుణ్, బుషపాక సంతోష్, దినేష్, కోళ్ల సాయి, బందెల ప్రసన్న, భువన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పాయం

- ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ నీళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం



**పినపాక, మార్చి 02 (జనంసాక్షి):** పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ ప్రాంతంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం రూ. 65 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓవర్ హెడ్ నీళ్ల ట్యాంక్‌కు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఇటీవల ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తాగునీటి సమస్యను వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డీఎంఎఫ్టీ నిధులతో రూ. 65 లక్షల అంచనా వ్యయంతో 93 వేల లీటర్ల నిల్వ సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం మా ప్రభుత్వ ధ్యేయం. తాగునీరు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రాంత ప్రజలకు ఈ ట్యాంక్ నిర్మాణం ఉపశమనం కలిగిస్తుందని చెప్పారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ కే. వెంకటేశ్వర రావు, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ బ్రహ్మదేవ్, మండల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, కొర్సా ఆనంద్, జి. శ్రీనివాస్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, దాట్ల రాజేష్, పోలిశెట్టి హరీష్, వి. లక్ష్మిరెడ్డి, అచ్చా నవీన్, నిట్ట వెంకటేశ్వర్లు, సతీష్ చారి, వర్తక సంఘం అధ్యక్షులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం మార్చి 2 (జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగవారిగూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సును ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తాను స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించుకుంటూ నల్లగొండ డిపో మేనేజర్ రమణ తో కలిసి సాధారణ మనిషిలా ప్రయాణికులతో కలిసి వచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా లింగ వారి గూడెం గ్రామానికి బస్సు సౌకర్యం లేక చుట్టుపక్క గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయం గ్రామస్తులు తమ దృష్టికి తేవడంతో తాను నల్లగొండ డిపో మేనేజర్ కి విషయం తెలియపరచి లింగ వారి గూడెం గ్రామానికి నూతన బస్సును ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ గ్రామానికి నాకు చాలా అభినావ సంబంధం ఉన్నదని అందుకే ప్రత్యేక చొరవ తీసుకొని బస్సు ను మంజూరు చేయించడం జరిగింది ఈ యొక్క ఆర్టీసీ సేవలను ప్రయాణికులు గ్రామస్తులు ఉపయోగించుకోవాలని అదేవిధంగా ఆర్టీసీ బస్సు మన అందరిదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉన్నదని ఆయన గ్రామస్తులకు తెలిపారు అదే విధంగా గ్రామ అభివృద్ధికి కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చ నగోని గాలయ్య కె . శ్రీనివాస్ పల్లె శేఖర్ రెడ్డి, బొలుగురి నరసింహ, గురుజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, గ్రామ సర్పంచ్ కత్తుల జ్యోతి వాసు కాంగ్రెస్ నాయకులు కత్తుల లక్ష్మయ్య, కత్తుల మల్లయ్య, పల్లె సరళ, సురవి నరసింహ, బద్దుల పెంటయ్య, పల్లె సత్తిరెడ్డి, పందుల యాదగిరి,ఇద మల్లయ్య, బైకని రాజు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా దుశ్చర్యలను ఖండించాలి




**కోదాడ, మార్చి 2 (జనంసాక్షి):** ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ జరుపుతున్న యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ కోదాడ న్యూ డెమోక్రసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై చేస్తున్న యుద్ధం దుర్మార్గమైన చర్యని అన్నారు. తన మాట వినని, దేశాలను యుద్ధ వ్యూహాలతో భయాందోళన కలిగిస్తూ ఆక్రమిస్తూ అక్కడ ఉన్న ఖనిజ సంపదను కొల్లగొడుతూ ప్రజలకు హాని చేస్తుందనిఅందరూ దీనిని ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఒకపక్క అనేక దేశాలపై పన్నుల భారాన్ని పెంచి తన ప్రకోపాన్ని ప్రదర్శిస్తు, మరో పక్క శాంతి దూతలాగా వచనాలు వల్లిస్తూ ఇరాన్ పై నరమేధం సాగిస్తూ ఆ దేశ అధ్యక్షుడు తో సహా అనేకమంది ప్రాణాలను హననం చేస్తు, ఆస్తులను ధ్వసం చేస్తూ వికృతంగా విధ్వంసం సృష్టిస్తూ విలయతాండవం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.పశ్చిమాసియా దేశాల పై పగబట్టి, ఆయిల్ సంపదపై ఆధిపత్యం కోసం జరుగుతున్న దురాక్రమణలో భాగమే ఇలాంటి మారణహోమాలని. ఈ యుద్ధాన్ని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, మైసయ్య, వీరబాబు, రవితేజ, కొండలు, సైదులు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

## మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

- ఘనంగా గాంధీజీ ఫౌండేషన్ 27వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ
- ఫౌండేషన్ సేవలో రెండేళ్ల ప్రస్థానం..
- నిరుపేదల కళ్లలో ఆనందాన్ని చూడడమే ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం
- గొప్ప సంకల్పంతో ముందుకు సాగుతున్న గాంధీజీ ఫౌండేషన్ సేవలు



**చండూరు, మార్చి 02 (జనంసాక్షి)** ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యా సంస్థల ప్రాంగణంలో, గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 27వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024 జనవరి 1వ తేదీన ఒక గొప్ప సంకల్పంతో ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ప్రతి నెలా 30 మంది నిరుపేదలకు, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యం నేటితో 27వ నెలకు చేరుకోవడం విశేషం.ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు సందర్భోచిత ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ.. మా జీవితం ఉన్నంత వరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత సరుకుల పంపిణీతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలో ఆదర్శంగా నిలుస్తాం. సరుకులు అందుకుంటున్న వారు, ఈ సహాయం తమకు నెల రోజులకు సరిపోతోందని ఆనందభాష్పాలతో చెబుతుంటే చాలా తృప్తిగా ఉంది. ఆ నిరుపేదల కళ్లలో ఆనందాన్ని చూడడమే మా ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం.గాంధీజీ ఫౌండేషన్ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, సాయిరామ్, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# నేటి విద్యార్థులే రేపటి పాలకులు

- గాంధీజీ విద్యాసంస్థల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం
- విద్యార్థులకు పాలనపై అవగాహన కల్పించడమే లక్ష్యం
- ముఖ్యమంత్రి, మంత్రుల కాన్వాయ్‌తో సందడి చేసిన విద్యార్థులు
- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు, మార్చి 02 (జనంసాక్షి)** విద్యార్థులకు స్వయం అనుభవం ద్వారా పాలనా వ్యవస్థపై అవగాహన కల్పించేందుకే 'స్వపరిపాలన దినోత్సవం' నిర్వహిస్తున్నట్లు చండూరు మున్సిపల్ చైర్మన్, గాంధీజీ విద్యాసంస్థల అధినేత మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం చండూరులోని గాంధీజీ విద్యాసంస్థల్లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, భవిష్యత్తులో దేశానికి దిశానిర్దేశం చేసే ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

**అబ్బురపరిచిన విద్యార్థుల కాన్వాయ్..**

ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ముఖ్యమంత్రి, మంత్రులు మరియు ఎమ్మెల్యేలుగా వేషధారణ ధరించి భారీ కాన్వాయ్‌తో చండూరు పురవీధుల్లో పర్యటించారు. ప్రజలను పలకరిస్తూ వెళ్తున్న విద్యార్థులను చూసి, నిజంగానే ముఖ్యమంత్రి వచ్చారా? అన్నంతగా స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'మాక్ అసెంబ్లీ' సభికులను విశేషంగా ఆకట్టుకుంది.

**కీలక పాత్రలు పోషించిన విద్యార్థులు:**

పాలనలో భాగంగా వివిధ హోదాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు: ముఖ్యమంత్రి: సాయి విగ్నేష్, డిప్యూటీ సీఎం: కె. చందు, మంత్రులు: బి. సాయిరాం, హర్షవర్ధన్, ప్రతిపక్ష నేతలు: కె. సాయిరాం, వై. ఈశ్వర్, కె. ప్రదీప్, జె. శివప్రసాద్, జిల్లా కలెక్టర్: ఎ. శిరీష, విద్యాశాఖ అధికారులు : బి. జయశ్రీ, ఎండి. జోహా, యాజమాన్యం ఉ ఉపాధ్యాయులుగా: కె. దివ్య (కరస్పాండెంట్), జి. యమున, జి. భార్గవి (హెచ్.ఎం) ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# సూర్యాపేటను ఉత్తమ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం

## మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



**సూర్యాపేట(జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపాలిటీని రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు.ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదితో పాటు ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు.మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన వార్డ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.రాబోయే ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేటను ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు.చైర్ పర్సన్ గా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి, ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయాల్లో ముందుకు రావాలని అన్నారు.గ్రామాలలో ఆర్యవైశ్యుల జనాభా తగ్గిపోతుందని అందరూ పట్టణ ప్రాంతాలకు వలస పోతున్నారని అన్నారు.కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ చలపాటి శివకుమార్ ,అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, వెంకేపల్లి సర్పంచ్ ఇమ్మడి జయ కుమార్, టేకుమట్ల సర్పంచ్ గట్టు జ్యోతి శ్రీనివాస్, సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు, పస్తాల సర్పంచ్ బుక్కా శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా,వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరూరు అశోక్, అదనపు ప్రదాన కార్యదర్శి నూనె నాగన్న,మాజీ అద్యక్షులు మాశెట్టి అనంతరాములు, కర్నాటి కిషన్,సవరాల సత్యనారాయణ, బొమ్మిడి లక్ష్మినారాయణ, గోపారపు రాజు,కొత్త మల్లికార్జున్, బచ్చు పురుషోత్తం, సోమ ప్రవీణ్ కుమార్ ,బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్త, యామా సంతోష్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.



## కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**పెద్దవూర జనంసాక్షి**

గౌరవనీయులు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి పెద్దవూర తహసిల్దార్ శ్రీదేవి మాజీ జడ్పిటిసి అభ్యర్థి కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బుగిరి పెద్దవూర మండల సర్పంచులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వార్డ్ మెంబర్ల శిక్షణ తరగతులు

**పెద్దవూర జనంసాక్షి**



నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు మెంబర్లకు మొదటి విడతగా 14 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఎంపీడీవో ఉమాదేవి ఐదు రోజుల శిక్షణా తరగతులను సోమవారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు వార్డు మెంబర్లకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులందరూ నిధులపై,అభివృద్ధిపై కాకుండా గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలపై కూడా స్పందిస్తూ గ్రామీణ పారిశుద్ధంపై, మొక్కల పెంపకంపై కూడా దృష్టి సారించాలని అన్నారు. అంతేకాకుండా ఆ గ్రామ సర్పంచ్, కార్యదర్శుల సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని సూచించారు.

### అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**



విద్యార్థులే ఉపాధ్యా యులైన వేళ స్థానిక అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం ఘనంగా స్వపరిపాలన పాలన దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీఎంగా మంత్రులుగా జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారి ప్రిన్సిపాల్ గా ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలలో అలరించారు. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకి రాములు, యాకూబ్, జనార్ధన్, ఆదినారాయణ, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, వీరాంజనేయులు, నాగ ప్రసాద్ ,నగేష్ ,రవీందర్ రెడ్డి ,సతీష్, పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**నేరేడుచర్ల( జనంసాక్షి)**

మండలంలో దిర్శించర్ల గ్రామంలో సుమారు 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రి శ్రీను,వెంకట సైదులు,సైదిరెడ్డి,శీను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విజయాల దిశగా అడుగులు - పదో తరగతికి వీడ్కోలు





**భువనగిరి పట్టణం, మార్చ్ 2 (జనంసాక్షి):** భువనగిరి పట్టణం లోని ఇండియా మిషన్ హై స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్.జూడా ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థులు తమ పాఠశాల జీవితం, గురువుల బోధన, స్నేహితులతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకుంటూ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జార్జ్ జోసెఫ్ మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాపన నుంచి ఇప్పటివరకు విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తుచేసి, ఈసారి కూడా మెరుగైన ఫలితాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. వీడ్కోలు కార్యక్రమం విద్యార్థుల జీవితంలో మరచిపోలేని మధురస్మృతిగా నిలిచింది.

## బల్ల బాల కుమార్ చౌదరి మృతి తీరని లోటు

**దేవరకొండ, మార్చి 02 (జనంసాక్షి)**



దేవరకొండ పట్టణంలోని ప్రముఖ సెయింట్ మేరీస్ హై స్కూల్లో ఎన్నో ఏళ్లు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన బల్ల బాల కుమార్ చౌదరి ఆకస్మిక మృతి తీరని లోటు అని పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులతో కలిసి, అనారోగ్యంతో మృతి చెందిన బల్ల బాల కుమార్ చౌదరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. బల్ల బాల కుమార్ చౌదరి ఆప్యాయత అనురాగాలతో అందరితో స్నేహపూర్వకంగా మెలిగే వారనీ, మంచితనం, మానవత్వం, ఉన్నత వ్యక్తిత్వం కలగలిసిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. చిరునవ్వుల పలకరింపులతో అందరి మనసులలో సుస్థిర స్థానాన్ని పొందరనీ తెలిపారు. భౌతికంగా వారు తమ వద్ద లేకున్నా వారి జ్ఞాపకాలు మా మదిలో ఎప్పటికీ పదిలంగా ఉంటాయని, భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రేఖ,నవీన్ నాయక్ ,జబ్బార్, రజాక్, కొండల్, రంజాన్, లింగేష్, చందర్, దన్ రాజన్,సిరాజ్, రమణ, సునంద, స్వాతి, లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీ సద్వినియోగం చేసుకోండి

**వలిగొండ, మార్చ్ 02 (జనంసాక్షి)**

మండలం 2025-26 సంవత్సరానికి గాను రైతులకు సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుంది. మండలం కు గాను రోటోవేటర్స్ జనరల్-6, ఎస్సీ 2 స్ట్రా బేలర్ జనరల్ -1, ఎస్సీ-1 పెద్ద రైతులకు 40%, చిన్న, సన్నకారు, ఎస్సీ ,ఎస్టీ రైతులకి 50% సబ్సిడీ పై అందజేయడం జరుగుతుంది. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు తో పాటు భూమి పట్టా పాసుబుక్ జీరాక్స్, ఆధార్ జిరాక్స్, ఆర్ సి జిరాక్స్ , పాస్ ఫోటో జత చేసి 5వ తేదీ వరకు వ్యవసాయ శాఖ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరుతున్నామని మండల వ్యవసాయ అధికారిని అంజనీదేవి ఒక ప్రకటన తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య

**నేరేడుచర్ల,(జనంసాక్షి ):**



ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ జిల్లాకు చెందిన వ్యక్తి నేరేడుచర్ల మండల కేంద్రంలోని పాత రైస్ మిల్లులో ఉరివేసుకొని చనిపోయిన సంఘటన జరిగింది. నేరేడుచర్ల ఎస్సై ఏ.రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం, ఒరిస్సా రాష్ట్రం కొటక్ జిల్లా చెందిన శ్రీధర్(25) అనే వ్యక్తి నేరేడుచర్ల ఒరిస్సా దాబాకు అప్పుడప్పుడు వచ్చి ఇక్కడ పనిచేసుకొని వెళ్ళిపోతూ ఉంటాడని,గత నెల 25వ తేదీన నాడు వచ్చి కొన్ని రోజులు పని చేసి ఊరికి వెళ్తున్నానని దాబా యజమాని దగ్గర నుండి 3000 రూపాయలు తీసుకొని వెళ్తున్నానని వెళ్లి చాణిక్య మిల్లులో ఉరివేసుకుని చనిపోయినట్లు సోమవారం తెలిసిందని, వెళ్లి చూడగా గత రెండు మూడు రోజుల కిందనే ఉరివేసుకున్నట్లు తెలుస్తుందని, పరిశీలించి చూడగా శ్రీధర్ గా గుర్తించినాము. ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియపరుస్తున్నామని,తదుపరి కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు తీసుకొని విచారణ చేయవలసి ఉన్నదని ఎస్ఐ రవీందర్ తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు

**భువనగిరి పట్టణం, మార్చి 2 (జనంసాక్షి)**

కృష్ణవేణి టాలెంట్ స్కూల్, భువనగిరిలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా మరియు భావోద్వేగపూర్ణంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని మరింత అర్థవంతంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలతో తమకు ఉన్న అను బంధాన్ని ,తమ అమూల్యమైన అనుభవాలను హృదయ పూర్వకంగా పంచుకున్నారు. చదువు కావాలి అంటే ఏ సంస్థలో అయినా దొరుకుతుంది కానీ విలువలతో కూడిన విజ్ఞానాన్ని ఈ పాఠశా లలో నేర్చుకున్నామని వారు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రఘు అఖిల మాట్లాడుతూ దశాబ్దాలుగా అందిస్తున్న నాణ్యమైన విద్య ఫలితంగా తమ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు IIT, NEET, EAMCET సహా అనేక ప్రభుత్వ పోటీ పరీక్షల్లో విజయం సాధించారని వెల్లడించారు. ఇంత నాణ్యమైన విద్యను అందించడానికి ఏ రకమైన అదనపు ఫీజు వసూలు చేయలేదని స్పష్టంగా పేర్కొన్నారు. ఆకర్షణీయమైన కోర్సుల పేర్లతో విద్యార్థులను తప్పుదోవ పట్టించే వ్యాపార సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని తల్లిదండ్రులకు గట్టిగా సూచించారు.



పాఠశాల డైరెక్టర్ శ్రీ దీపక్ కుమార్ రఘు 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రసంగం కార్యక్రమంలో అత్యంత ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. డా. అబ్దుల్ కలాం జీవితంలోని కీలక అంశాలను ప్రస్తావిస్తూ సాగిన ఆ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం విద్యార్థులను, ఉపాధ్యాయులను సమానంగా ప్రేరేపించింది. 13 సంవత్సరాల క్రితం పాఠశాలలో పిల్లల్ని వదలడానికి ఒక తండ్రికి కలిగిన భావోద్వేగం ? అదే భావోద్వేగం నేటి వీడ్కోలులో తనకు కలుగుతోందని ఆయన హృదయపూర్వకంగా తెలిపారు. తదుపరి ఈ సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ఫిజిక్స్ టీచర్ శ్రీనివాసులు గారికి మరియు బయాలజీ టీచర్ సంతోష్ గారికి అందించబడ్డాయి. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. మొత్తంగా ఈ వీడ్కోలు సమావేశం విద్యార్థుల జీవితాల్లో చిరస్మరణీయమైన అనుభవంగా నిలిచిపోయింది.








# మయూరి సెంటర్‌లో భద్రాద్రి బ్యాంకు శాఖ నూతన భవనంలో ప్రారంభం

**ఖమ్మం టౌన్ , మార్చి 2 (జనంసాక్షి):**
భద్రాద్రి బ్యాంకు మయూరి సెంటర్ శాఖను నెహ్రూ నగర్‌లోని పాత ప్రాంగణం నుంచి శ్రీకృష్ణనగర్, కృషి భవన్ రోడ్‌లోని విశాలమైన నూతన భవనానికి ఈరోజు ఉదయం మార్చారు. ఉదయం 11:21 గంటలకు జరిగిన కార్యక్రమంలో కొత్త భవనాన్ని బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి ప్రారంభించారు. శాఖను ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసినట్లు బ్యాంకు వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా జిల్లా సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహంకాళి శృతి స్ట్రాంగ్ రూమ్ మరియు ఏటీఎంను ప్రారంభించారు. అనంతరం క్యాష్ కౌంటర్‌ను పొట్ల శ్రీకాంత్ ప్రారంభించగా, మేనేజర్ కేబిన్‌ను సన్నే ఉదయ్ ప్రతాప్ ప్రారంభించారు. రీజినల్ మేనేజర్ కేబిన్‌ను మల్లెంపాటి సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో వేములపల్లి వెంకటేశ్వరరావు, దేవత రాజారావు, మద్ది పిచ్చయ్య, కర్లపూడి





నర్మద, రాజ్ పురోహిత్ చెన్ సింగ్, రంగా శ్రీనివాసరావు, దారా జీవన్ రామ్, ఎన్. శ్రీనివాస రావు, నాగుబండి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. బ్యాంకు సిబ్బంది కూడా హాజరయ్యారు. నూతన భవన ప్రారంభోత్సవానికి బ్యాంకు ఖాతాదారులు, వాటాదారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ప్రాంగణం ఏర్పాటుతో వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించగలమని బ్యాంకు వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా చెరుకూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంకు 1997లో ప్రారంభమై ప్రస్తుతం సుమారు రూ.1000 కోట్ల వ్యాపారాన్ని సాధిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. శాఖల విస్తరణలో భాగంగా ఫిబ్రవరి 26న సిదిపేటలో 25వ శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.



## చంద్రుగొండ మండల స్థాయి బాలమేళా విజయవంతం

**చంద్రుగొండ, మార్చి 1(జనంసాక్షి):**
చంద్రుగొండ మండల స్థాయిలో ఏర్పాటుచేసిన బాలమేళా విజయవంతం అయింది. సోమవారం మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ బాల మేళా 2.0 నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికిదీసి, స్టోరీ టెల్లింగ్ భాగంలో బాలమేళా చాలా ఉపయోగకరంగా ఉందని ఎంఈఓ సూరయ్య తెలియజేశారు. జిల్లాకి ఎంపిక కాబడిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని రేపల్లెవాడ కాంప్లెక్స్ హెచ్ఎం రామచందర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పట్టుదలతో ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువులతో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచాలని చంద్రుగొండ కాంప్లెక్స్ హెచ్ఎం ఉప్పల్ రెడ్డి తెలియజేశారు. అనంతరం జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ రేపల్లెవాడ అజ్మీర రమేష్ సందర్భంగా కాంప్లెక్స్ సెక్రెటరీ శ్రీరాములు పోకల గూడెం కాంప్లెక్స్ సెక్రటరీ వి రామకృష్ణ మండల ఆర్పీలు భానోత్ వీరన్న భూక్య చందులాల్ కిరణ్ కుమార్ వెంకటేశ్వర్లు భూక్య రవి , సిఆర్పీలు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఎస్ఐ అజ్మీరా రమేష్




**కొండమల్లేపల్లి, మార్చి 2 (జనంసాక్షి):**
హోలీ వేడుకలను ప్రమాదాలకు దూరంగా ఉంటూ సంతోషకర వాతావరణంలో కలిసిమెలిసి జరుపుకోవాలని కొండమల్లేపల్లి మండల ప్రజలు హోలీ పండుగను సాంప్రదాయాల నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ అజ్మీరా రమేష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. హోలీ పురస్కరించుకొని కొండమల్లేపల్లి మండల ప్రజలకు పోలీసు శాఖ తరపున హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పండుగల వేళ యువత మద్యం సేవించి వాహనాలను నడపడం నేరమన్నారు. యువకులు వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, రాంగ్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలన్నారు. తెలియని వారిపై రంగులు చల్లవద్దని సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దని తెలిపారు.పవిత్ర రంజాన్ ఉపవాసాల వేళ అందరి మనోభావాలను గౌరవిస్తూ ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలన్నారు. పండుగల వేళ ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా శాంతి భద్రతల సమస్యకు కారణం అయితే అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అజ్మీరా రమేష్ హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా శ్రీసంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణం





**బూర్గంపహాడ్ మార్చి 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో గోదావరి నదీతీరాన కొలువైన శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణలు, మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ అభిజిత్ లగ్నంలో ఉదయం 12.06 గంటలకు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. తాళ్లూరి జయశేఖర్–నీలిమ దంపతుల సౌజన్యంతో నిర్వహించిన ఈ కల్యాణంలో తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యతో పాటు ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ–విజయ రేణుక దంపతులు, తాళ్లూరి కుటుంబసభ్యులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు వైభవంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామివారికి తాళ్లూరి కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణానికి వచ్చిన భక్తులకు భారీగా అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సర్పంచ్, ఉపసర్పంచ్లు గుండె బాబూరావు, మహంకాళి రామారావు, మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి రమేష్, మదపాటి ప్రకాష్, మోహనరావు, తాళ్లూరు జగన్నాధరావులతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## పది' విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేసిన పూర్వ విద్యార్థులు




**బూర్గంపహాడ్ మార్చి 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ప్రగతి విద్యానికేతన్లో 2001–2002 పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు పదవతరగతి విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో సోమవారం పరీక్షా ప్యాడ్లు, కంపాక్స్, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన పదవతరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు తమవంతుగా రూ.20వేలు వరకు ఫీజు చెల్లిస్తామని తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్లో పూర్వ విద్యార్థులందరం పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న, డైరెక్టర్ సానికొమ్ము చైతన్యరెడ్డి (చైతన్య), హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు స్వర్ణలత, పూర్వ విద్యార్థులు శ్రీనివాసరెడ్డి, అక్బర్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఋణం తీర్చలేనిది

### జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ భాషా చౌహాన్



**దేవరకొండ, మార్చి 02(జనంసాక్షి)**
అమ్మ ఋణం ఈ జన్మలోనే కాదు,ఎన్ని జన్మలు ఎత్తినా తీర్చుకోలేనిదని జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ భాషా చౌహాన్ తెలిపారు. సోమవారం వారి మాతృమూర్తి ఎనిమిదో వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి మహిళా మండలి మహిళా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి వారితో సరదాగా గడిపారు. అనంతరం వారి తల్లి విగ్రహానికి పూలమాలవాసి నివాళులు అర్పించారు. విధి సొసైటీలో శిక్షణ పొందుతున్న మహిళలు వృద్ధులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా భాషా చౌహాన్ వృద్ధులతో మాట్లాడుతూ తొమ్మిది నెలలు మోసి,ప్రాణాలకు తెగించి జన్మనిచ్చి నిస్వార్థంగా ప్రేమను పంచే అమ్మను గౌరవించడం,ఆదరించడం మాత్రమే మనం చేయగలిగిన అతిపెద్ద కృతజ్ఞత అని, గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సాయి ప్రసన్న లింగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యని పరిష్కరించిన ఎంపీడీవో

### అదే స్థానంలో అంగన్వాడి భవనం

**వలిగొండ,మార్చ్ 02 (జనంసాక్షి)**
మండలంలోని పైల్వాన్ పురం గ్రామాన్ని ఎంపీడీవో జలంధర్ రెడ్డి సందర్శించారు. గ్రామంలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న భూమి సమస్యను వృత్తిపరంగా పరిష్కరించారు. ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకున్న ఆ భూమిని చట్టపరమైన అధికారాలతో తిరిగి స్వాధీనం చేసుకుని, అదే స్థలంలో అంగ న్వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ సమస్యను సమర్థంగా పరిష్కరించిన విధానానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి ఇదే విధమైన మద్దతు అందించాలని వారు కోరారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి, సభ్యులు, కార్యదర్శి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు చంద్రగ్రహణం

## ఎల్లమ్మ ఆలయం మూసివేత!

### బుధవారం తెల్లవారుజామునే తెరవనున్న ఆలయం



**కనగల్లు, మార్చి 2 (జనంసాక్షి)**
నేడు చంద్రగ్రహణం ఉన్నందున ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం మూసివేయనున్నట్లు ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, ప్రధాన అర్చకులు నాగో జు. మల్లాచారి, సిహెచ్ శ్రవణ కుమార చార్యులు ఓ ప్రకటన లో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3:20 ప్రారంభమై సాయంత్రం 6:48 లకు వీడుతుందని తెలిపారు. అయితే సాయంత్రం 4:34 నిమిషాల నుంచి 5:33 నిమిషాల మధ్య సంపూర్ణ గ్రహణ కాలం ఉంటుందని వారు తెలియజేశారు. ఆలయం బుధవారం తెల్లవారుజామున తిరిగి పున ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరారు.

# ఇల్లూరు గ్రామంలో ఎల్ఇడి లైట్ల ఏర్పాటు







**మధిర, మార్చి 03 (జనంసాక్షి):**
మధిర మండలంలోని ఇల్లూరు గ్రామంలో ఎల్ఇడి వీధి లైట్ల ఏర్పాటు కార్యక్రమం సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి అధ్వర్యంలో సోమవారం చేపట్టారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో అనేక వీధులు చీకటిలో మగ్గిపోతుండగా, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామ అభివృద్ధి పట్ల కట్టుబడి ఉన్న నూతన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో కొత్త ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామం మొత్తం వెలుగులతో కళకళలాడుతోంది.ఎల్ఇడి లైట్ల ఏర్పాటు వల్ల రాత్రి వేళల్లో భద్రత పెరగడంతో పాటు విద్యుత్ వినియోగం కూడా తగ్గుతుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అంధకారం తొలగించి కొత్త వెలుగులు నింపిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి సేవలను గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.

# ఎస్వీయం లో ఘనంగా 'పర్యావరణ హిత' హోలీ వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక శ్రీనివాస నగర్ లోని ఎస్ వి యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల ప్రాంగణంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరితమైన వాతావరణంలో జరుపుకున్నారు. రంగుల పండుగను పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రంగుల కేళిలో మునిగిపోయారు. ఈ ఏడాది పాఠశాల యాజమాన్యం పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని 'పర్యావరణ హిత హోలీకి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డాక్టర్ ఓంశ్రీ మాట్లాడుతూ హోలీ అంటే కేవలం రంగులు చల్లుకోవడం మాత్రమే కాదనీ,మనసులోని ద్వేషాన్ని వీడి స్నేహభావాన్ని పెంచుకోవాలని, అన్నారు.విద్యార్థులు పర్యావరణానికి హాని కలిగించని రీతిలో పండుగలను జరుపుకోవడం అభినందనీయం," అని పేర్కొన్నారు. సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పసుపు, బీట్రూట్, హెన్నా వంటి సహజ పదార్థాలతో రంగులను ఎలా తయారు చేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ, "హోలీ అంటే ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకఅనీ, భక్త ప్రహ్లాదుని నమ్మకం ముందు హిరణ్యకశిపుని గర్వం, హోలిక కుతంత్రం ఓడిపోయిన రోజనీ,ఈ కథ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుందనీ,ఎన్ని ఆటంకాలు ఎదురైనా, సత్యం మరియు ధర్మం వైపు నిలబడే వారికే చివరికి విజయం లభిస్తుందని అన్నారు. డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు మాట్లాడుతూ, హోలీ పండుగ కేవలం రంగుల కేళి మాత్రమే కాదని, అది సమాజంలో సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ గారు మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.వేడుకల అనంతరం విద్యార్థులందరికీ సంప్రదాయ మిఠాయిలను పంపిణీ చేశారు.



# ఆదిమూలం శ్రీనివాసరావుకు నాయకుల ఘన నివాళి

**మధిర, మార్చి 2 (జనంసాక్షి):**
మధిర పట్టణంలో బంజారా కాలనీ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత ఆదిమూలం శ్రీనివాసరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఆదిమూలం శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడు. సమాజ సేవకు ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు. ఆయన సేవలు ఎప్పటికీ మరచిపోలేము. ఆయన ఆశలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఆదిమూలం శ్రీనివాసరావు సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు డివిజన్ కమిటీ అధ్యక్షులు బోల్లెద్దు రాజేంద్ర కోట





నాగరాజు మునుగోటి వెంకటేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్, గొర్రె ముచ్చు లలిత, హనుమంతరావు పాల్గొన్నారు.



# త్రివేణి లో ఫన్ ఫెస్ట్ కార్యక్రమం

## పిల్లలందరూ కూడా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలి

### డాక్టర్ జంగాల గోపికృష్ణ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక త్రివేణి పాఠశాల యాజమాన్యం వారు ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు స్థానిక హరిత గార్డెన్స్ నందు ఫన్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన డాక్టర్ జంగాల గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఇలాంటి ఆటపాటల్లో కూడా ముందుండి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, అంతేకాకుండా పిల్లలందరూ కూడా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ నాగు బండి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువే కాకుండా, ఆటపాటలు ఫిజికల్ యాక్టివిటీస్ కూడా చాలా ముఖ్యమని అప్పుడే పిల్లలంతా కూడా మానసికంగా భౌతికంగా చాలా ఆరోగ్యవంతులుగా ఉంటారని, పిల్లలంత కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లాస్ టాపర్స్ కి, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకి, అత్యుత్తమ హాజరు కలిగిన విద్యార్థులకు మేమెంటోస్, అలాగే హౌస్ ట్రోపీలను ఇచ్చి అభినందించారు, తదనంతరం జరిగిన కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, సి ఓ అడ్మిన్ అప్పారావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ట్రోఫీలు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు... పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రదర్శనలను తిలకించి హర్షం వ్యక్తం చేశారు.

# మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ గడువు పెంపు

**పెనుబల్లి, మర్చి 2 (జనంసాక్షి)**
పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ గడువు ఈనెల 10 వరకు పొడిగించినట్లు ప్రభుత్వం ప్రకటించిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టీబీ రూపస్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉన్న గడువుకు మరో 10 రోజులు అంటే మార్చి 10 వరకు గడువు పెంచినట్లు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రభుత్వ పథకాలన్నీ అందిస్తున్న మోడల్ స్కూల్ టేకులపల్లి అడ్మిషన్ టెస్ట్ కోసం పెంచిన గడువును తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ

**కల్లూరు మార్చి 02(జనంసాక్షి)**
కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కల్లూరు మండలం చిన్న కోరుకొండి పంచాయితీ పరిధిలోని దారుగా బంజర గ్రామానికి చెందిన షేక్ ఖాదర్, షేక్ సిరాజ్ సోదరులుపదవ తరగతి విద్యార్థులు 74 మందికి పరీక్షల సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల ఆవరణలో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కు సంబంధించి ప్యాడ్లు పెన్నులు, ఇతర మెటీరియల్స్ వితరణగా అందించగా ఎంఈఓ పత్తిపాటి నివేదిత చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థుల చదువు కోసం ప్రోత్సాహంగా పదివేల రూపాయలు అందించనున్నట్లు షేక్ ఖాదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని ప్రధాన ఉపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత స్టాఫ్ సెక్రటరీ మోదుగు వెంకటేశ్వరరావు సీనియర్ అసిస్టెంట్ జొన్నలగడ్డ నాగలక్ష్మి స్టాఫ్ కోఆర్డినేటర్ ఎస్కే రహీం పలు ఉపాధ్యాయులు పీఈటీలు బోడ బీమా పసుపులేటి వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్టుషాపులు నియంత్రించాలని వినతి

**బూర్గంపహాడ్ మార్చి 02 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో బెల్టుషాపులు నియంత్రించాలని బీజేపీ జిల్లా నాయకులు చుక్కపల్లి బాలాజీ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో గ్రీవెన్స్లో వినతిపత్రం అందజేశారు. గుడి, బడి తేడా లేకుండా కిరాణా, టీ దుకాణం, హోటళ్లు ఎక్కడపడితే అక్కడ ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని, వీటి వల్ల బడికి వెళ్లే విద్యార్థులు సైతం చెడుమార్గం పట్టే అవకాశం ఉందని ఆ వినతిలో పేర్కొన్నారు. అంతేకాకుండా ఓ పక్క వైన్షాపుల్లో ఎంఆర్పీకే మద్యం విక్రయిస్తుంటే బెల్టు దుకాణాల్లో మాత్రం ఎమ్మార్పీకి మించి అదనంగా వసూలు చేస్తూ మందుబాబుల జేబులు గుల్ల చేస్తున్నారని, మండలంలో ఎక్సైజ్ అధికారులు బెల్టుదుకాణాలను నియంత్రించడంతో పాటు వైన్ షాపుల నుంచి బెల్టుషాపులకు అక్రమమార్గంలో మద్యం ఇవ్వకుండా చూడాలన్నారు.

## గుప్త నిధుల తవ్వకాలు చేపట్టిన వ్యక్తుల అరెస్ట్ కేసు నమోదు : సిఐ ముత్తు లింగయ్య

**పెనుబల్లి, మార్చి 2 (జనంసాక్షి)**



పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో గుప్తనిధుల తవ్వకా లకు పాల్పడిన 9 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ ముత్తు లింగయ్య సోమవారం వివిఎంబంజర్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఏరుగట్ల గ్రామానికి చెందిన గొర్రెపాటి నాగేశ్వరరావు కౌలుకు తీసుకున్న పత్తి చేలో ఫిబ్రవరి 25న లంకె బిందెలు ఉన్నాయని వివిధ గ్రామాలకు చెందిన వారంతా ఒక ముఠాగా ఏర్పడి క్షుద్ర పూజలు చేసి ప్రోక్లైన్ తో అర్ధరాత్రి తవ్వకాలు ప్రారంభించారని విశ్వసనీయ సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అక్కడ ప్రోక్లైన్, మోటార్ సైకిల్ లను, వదిలిపెట్టి పరారయ్యారని తెలిపారు. తాము కేసు దర్యాప్తు చేస్తుండగా తామే నిధులు కోసం తవ్వకాలు చేసినట్లు సోమవారం పోలీస్ స్టేషన్ కు వచ్చి 9 మంది లొంగిపోయారని వారు గుప్తనిధులకు ఉపయోగించిన ప్రోక్లైన్, వారు వినియోగించిన మూడు మోటార్ సైకిళ్ల ను సీజ్ చేశామని తెలిపారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన నిందితులు బిక్కుమళ్ళ తిరుపతిరావు, కండి గోపాలరావు, భాష బోయిన రాజయ్య, వీరమల్ల రాధాకృష్ణ,కట్టెబోయిన మోహన్ రావు,మర్రి గంగయ్య గొర్రెపాటి నాగేశ్వరరావు, గంధసిరి మారయ్య జక్కంపూడి రవి పై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు విలేకరుల సమావేశంలో ఎస్ ఐ వెంకటేష్, సిబ్బంది జి శ్రీనివాస్, ఎస్.కె మజీద్, పాషా పాల్గొన్నారు.

## ఎస్ హెచ్ జి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**చంద్రుగొండ,మే1(జనంసాక్షి ):**



చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇటీవల అశ్వరావుపేట ఎమ్మెల్యే గారి ఆదినారాయణ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా సోమవారం బెండలపాడు లో ఎస్ హెచ్ జి డ్వాక్రా మహిళల కోసం నూతన భవన నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ బొర్రా లలిత శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ రావు కార్యదర్శి రోహిత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విశాఖ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్, పొట్టా రాము కొడెం బాబురావు ఆంగోతులక్ష మడకం స్వామి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు నగల దొంగ అరెస్ట్, కేసు నమోదు సి ఐ ముత్తులింగయ్య

**పెనుబల్లి, మర్చి 2(జనంసాక్షి)**



పెనుబల్లి మండలం వివిఎం బంజర్ ఆచారిబంగారు నగల షాపులో చోరీకి పాల్పడి ఉంగరాలు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ ముత్తిలింగయ్య సోమవారంవి ఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో జరిగినవిలేకరుల సమావేశంలో తెలిపారు. ఫిబ్రవరి 7న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆచారి నగలు దుకాణంలో దొంగతన జరిగిందని షాపు యజమాని కృష్ణమాచారి ఫిర్యాదు చేశాడని అన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగ సోమవారం మరో బంగారు షాపులు లో దొంగతనానికి వి ఎం బంజర్ వచ్చి బస్టాండ్ సమీపంలోని హోటల్ వద్ద తిరువూరు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో పోలీసులను చూసి వ్యక్తి పారిపోతుండగా అతని పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. కృష్ణమాచారి నగలు దుకాణంలో దొంగతనానికి పాల్పడిన గొర్రెల సత్యనారాయణ పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలానికి చెందినవాడని అన్నారు. దొంగతనం వృత్తిగా ఎంచుకున్న సత్యనారాయణ 15 సంవత్సరాలుగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో ని వివిధ జిల్లాల్లో ఇతనిపై 28 కేసులు నమోదయ్యాయని తెలిపారు, జనవరి 27న ఓ చోరీ కేసులో బెయిల్ నుండి బయటకు వచ్చాడని పేర్కొన్నారు. వి ఎం బంజర్ లో నగల దుకాణంలో దొంగతనానికి పాల్పడి 36 గ్రాములు విలువ చేసే తొమ్మిది ఉంగరాలను తిరువూరు లోని కృష్ణ ఫైనాన్సులో తాకట్టుపెట్టి లక్ష ఇరవై వేల రూపాయలు డబ్బులతో జల్సా చేశాడని తెలిపారు. కృష్ణ ఫైనాన్స్ వారి వద్ద నుండి తాకట్టు పెట్టిన ఉంగరాలను తెప్పించి దొంగతనానికి పాల్పడిన సత్యనారాయణ పై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశామని సీఐ తెలిపారు విలేకరుల సమావేశంలో ఎస్ ఐ వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'హోలీ' వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**



స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హోలీ వేడుకలలో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హోలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనంద తన్మయత్వం చెందుతూ చిన్నారులు చిరు నవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతలతో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్ర ˇమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ హోలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని హోలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అంటూ ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుంటున్నారంటూ హిందు పురాణాల ప్రకారం హోలీ అనగా అగ్నితో పునీతమైన దంటూ మనలోని చెడు కోరికలను ధహింపచేసుకొని సమాజహితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందించ ˇజేసుకోవాలంటూ దేశాభివ ద్ధిలో విద్యార్థులు కీలకమంటూ విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల సర్వతోముఖాభివ ద్ధే ధ్యేయంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ పనిచేస్తుందంటూ అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా క ష్ణవేణి పాల్గొని, హోలీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులకు పండుగల యొక్క ప్రాముఖ్యత లను, మన సంస్క తి సాంప్రదాయాలను తెలియజేస్తూ విద్యార్థులందరూ ప్రక తి హితమైన రంగులను మాత్రమే ఉపయోగించాలంటూ రసాయనికి రంగులను వాడి కాలుష్యాన్ని కలుగజేస్తూ ప్రమాదాలకు గురికావొద్దంటూ జాగ్రత్తలను తెలియజేస్తూ అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మౌలిక వసతులు కల్పించాలి

**ఖమ్మం, (జనంసాక్షి) :**



ఖఃమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. సంఘం నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే అత్యవసరంగా ప్రాథమిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందించాల్సిన అవసరం ఉందని వెల్లడైంది. పా ఠశాల భవనాలు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, బెంచీలు, పాఠ్యపుస్తకాలు, డిజిటల్ క్లాస్‌రూమ్స్ వంటి మౌలిక వసతులు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సమృద్ధిగా ఉండేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేసి, ప్రతి పాఠశాలలో సరిపడా సిబ్బందిని నియమించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో పీఈటీ పోస్టులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని కోరారు. జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో 10వ తరగతి విద్యార్థులపై అధిక సమయపట్టిక (ఎక్స్ట్రా టైమింగ్ అవర్స్) ద్వారా తీవ్రమైన ఒత్తిడి పెరుగుతోందని తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఉదయం తొందరగా ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అన్నారు. అధిక ఒత్తిడి కారణంగా విద్యార్థుల్లో ఆందోళన, నిద్రలేమి, వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్య అనేది కేవలం మార్కుల సాధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.

## స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు

### రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలలో విద్యార్థుల ఎంజాయ్

**ఖమ్మం మార్చి 2, (జనంసాక్షి) :**








స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఒకరికొకరు సాంప్రదాయ రంగులు పూసుకొని రంగుల పండుగ లో ఎంజాయ్ చేశారు. తరతరాలుగా వస్తున్న హోలీ రంగుల వేడుకలలో చిన్నారులు పాఠశాలలో ఈ సంవత్సరం కూడా సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి మన భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలలో రంగుల కేలి హోలీ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. అలనాడు బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల సంబరాలు నిర్వహించిన సాంప్రదాయాన్ని ప్రతి ఏటా సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు. ఈ హోలీ సంబరాల లో రసాయనిక రంగులను వాడడం ఆరోగ్యానికి హానికరమని, అందుకే సాంప్రదాయ మరియు సహజ రంగులను హోలీ వేడుకలలో ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**తాజ్ పూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు**

**నిర్వహించిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్**

**భువనగిరి రూరల్ మార్చి 2 (జనంసాక్షి)**

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామం లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ సోదరి సోదరమనులకు రంజాన్ ఉపవాసాల మాస శుభాకాంక్షలు తెలియజేసు కుంటూ రంజాన్ పండుగ అంటే 30 రోజులపాటు ఉపవాసాలతో అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఎంతో పవిత్రతో ఉపవాసాలు ఉండడం జరుగుతుంది అని తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం మైనారిటీ సబ్బులకు ప్రభుత్వం ద్వారా రంజాన్ కిట్లు పంపిణీ చేయడం జరిగేది, ముస్లీం సోదరులకు కూడా ఎంతో ఆనందంగా పండగ జరుపుకొనేవాళ్ళు,కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇవేమీ లేవని పొద్దున లేస్తే ఏ ఇల్లు కుల్చేదమ ఏ అపార్ట్మెంట్ కుల్చేధమ అనే కాలయాపన చేస్తూ వైఫల్యం చెందిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, ఎస్ కే అహ్మెద్, యాకూబ్, మరియు గ్రామ పాలకవర్గం, గ్రామ యూత్ సభ్యులు, ముస్లీం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



**23వ వార్డులో రైతు కార్డు ఉచిత నమోదు ప్రారంభం**

**23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్**

**భువనగిరి పట్టణం, మార్చి 2 (జనంసాక్షి)**

భువనగిరి మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో రైతుల కోసం 'రైతు గుర్తింపు కార్డు' ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ ఆధ్వర్యంలో, ఏఈఓ వెంకటరావు సహకారంతో సోమవారం నుండి ఈ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది.

పట్టాదార్ పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందాలని కౌన్సిలర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలైన సబ్సిడీలు, వ్యవసాయ పనిముట్లు, రుణాలు, అలాగే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నగదు జమ వంటి ప్రయోజనాలకు ఈ గుర్తింపు కార్డు అవసరమని తెలిపారు.ప్రైవేట్ ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వార్డు స్థాయిలోనే ఉచితంగా నమోదు సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులు పట్టాదార్ పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, ఆధార్‌కు అనుసంధానించిన మొబైల్ నంబర్‌తో హాజరై నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రైతు నాయకులు రైతు నాయకులు కర్నాల పోచయ్య, పోకల నాగరాజు, దర్గాయి భాస్కర్, బూచపాక యాదగిరి, పెంబర్తి రాజు, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూషపాక ఈశ్వర్ బాబు, ఐలాపురం బాబు, బర్రె నరేందర్, భూషపాక మల్లేష్, బర్రె క్రాంతి, కరకల రమేష్, బందారు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



**మాదిగ సమాజానికి మేలు చేసిన**

## సీఎం రేవంత్ రెడ్డి కి సన్మానం

**భువనగిరి, మార్చి 2 (జనంసాక్షి)**

సుప్రీంకోర్టు సూచనల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను మూడు గ్రూపులుగా విభజించి మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్లు కల్పించి తగు సామాజిక న్యాయం చేసిన దేశంలోనే మొట్టమొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని,మాదిగల అంటే ప్రత్యేక అభిమానంతో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసి మాదిగ సమాజానికి ఎంతో మేలు చేశారని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాహంగీర్,సీనియర్ అడ్వకేట్ నాగారం అంజయ్య కొనియాడారు. మార్చి 6న హైదరాబాద్ నాంపల్లి లోని తెలుగు విశ్వవిద్యాలయం శిల్పకళా వేదిక ఆడిటోరియంలో సీఎం రేవంత్ రెడ్డి కి మాదిగ ఉద్యోగుల సంఘం తరపున ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులు మరియు మాదిగ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొంట సత్యనారాయణ,భువనగిరి టౌన్ ఎ.ఇ.సాయి కృష్ణ,బొట్ల రాజేశ్వర్,ఇంజ మహేష్ ఎర్రబెల్లి నాగమల్లు,గంటెపాక స్వామి,కోక వేణు,స్వామి, భూపతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో పారిశుద్ధ్య నిర్మూలనకు కృషి

**○చైర్మన్, వైస్ చైర్మన్ సహకారంతో అభివృద్ధి పనులు**

**○8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను**




**హుజూర్ నగర్, (జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో పారిశుద్ధ్య నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు గోవిందాపురం 8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను అన్నారు. సోమవారం పట్టణంలోని గోవిందాపురంలో మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోలా ఉదయభాను మాట్లాడుతూ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావుల సహాయ సహకారాలతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా పైపులైన్ల నిర్మాణం , వీధిలైట్ల ఏర్పాటు, డ్రైనేజీలను శుభ్రం చేయించడం లాంటి ప్రగతి పనులు చేస్తామని అన్నారు. ప్రజలందరూ రాజకీయాలకతీతంగా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటలు..

**డి 25 కాలువ నీరు వదలాలని మారేపల్లి రైతుల వినతి,**

**రేపటి నుంచే నీరు వదులుతామని ఈఈ హామీ**

**గుర్రంపోడు,, మార్చి 2, జనంసాక్షి**



నల్గొండ జిల్లా అనుముల మండలం మారేపల్లి గ్రామ రైతులు సాగునీటి కోసం సోమవారం గుర్రంపోడు కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు.విలేకరుల సమావేశంలో మారేపల్లి రైతులు మాట్లాడుతూ.. గత నెల ఫిబ్రవరి 11 నుండి అధికారుల ఆదేశాలతో ఆ25 కాలువ గేట్లను మూసివేయడం వల్ల తమ పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని కన్నీరుమున్నీరయ్యారు. "లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం, ఇప్పుడు నీరు లేక పొలాలు నెర్రెలు బారుతున్నాయి" అని వాపోయారు. మార్చి 2 నుండి ఏప్రిల్ 15 వరకు ఎలాంటి వారబందీ (రొటేషన్) లేకుండా ప్రతిరోజూ కాలువకు నీరు వదలాలని, లేనిపక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు అధికారులను వేడుకున్నారు.మంగళవారం నుండి నీటిని విడుదల చేస్తామని ఈఈ నెహ్రూ నాయక్ నీటి పారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో మాట్లాడుతూ.. మారేపల్లి రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, పంటలను కాపాడటమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. రేపటి నుంచే (మార్చి 3) ఆ25 కాలువకు సాగునీరు విడుదల చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. సాగునీటి సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అధికారి హామీతో మారేపల్లి రైతులు కొంత ఊరట చెందారు. రేపటి నుండి నీరు విడుదల కానుండటంతో తమ పంటలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి గ్రామంలో**

## రైతు మహా ధర్నా, రాస్తా రోకో కార్యక్రమం



**భువనగిరి రూరల్, మార్చి 2 (జనంసాక్షి)**

భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం లో రైతు మహా ధర్నా,రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయిందని,యాసంగి పంటకు సకాలంలో యూరియా సరఫరా చేయకుండా యాప్ ద్వారా రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల ద్రోహి అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు,బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి,చందుపట్ల మాజీ సింగిల్విండో చైర్మన్ భల్లూరి మధుసూదన్ రెడ్డి, సర్పంచులు పడాల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, కంకల లలిత కిష్టయ్య, ర్యాకల సంతోష్ శ్రీనువాస్, నాగెల్లి గిరిజ రమేష్ గౌడ్, కొండూరి దానమ్మ సత్యనారాయణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్బగాని వెంకట్ గౌడ్, మద్ది బుచ్చి రెడ్డి, చిందం మల్లికార్జున్, సుబ్బూరు రమేష్, రాసాల మల్లేశం, నోముల మహేందర్ రెడ్డి, అంకర్ల మురళి, చిన్నం పాండు, కడమంచి ప్రభాకర్, మట్ట ధనుంజయ్య, చింతల శంకర్ గౌడ్,సురేపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ నాయక్, సాబాన్నార్ వెంకటేష్ కునుసోత్ రెడ్డి నాయక్, కూనూరు ఆంజనేయులు, పడమటి జైపాల్ రెడ్డి, జిట్టా లక్ష్మా రెడ్డి, చింతల వెంకట్ రెడ్డి, ఎలిమినేటి సురేష్ రెడ్డి, షేర్ ఖాన్, పోల ప్రవీణ్, పిన్నింటి మధుమోహన్ రెడ్డి, చింతల దేవేందర్, నల్లమాస రాజు, జనగాం మహేష్, రాసాల లింగ స్వామి, సిల్వేరు మధు, చుక్క పద్మయ్య, రేపాక యాదగిరి, మొలుగు నాగరాజు, పాశం మహేష్, నరేష్ నాయక్ మట్ట బాలకృష్ణ, నీల భరత్, సంపత్, నాగిరెడ్డి పల్లి బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు కందుకూరు నాగ రాజు, ఉప సర్పంచ్ కాసాని శేఖర్, బోడపట్ల కృష్ణ రెడ్డి, గ్రామ బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో లేని సమయంలో చోరీ



**గరిడేపల్లి, మార్చి 2 (జనంసాక్షి):** గరిడేపల్లి మండలం పాత అప్పన్నపేట గ్రామంలో ఇంట్లో దొంగలు పడ్డారు. బత్తిని సైదమ్మ ఇంటికి తాళం వేసి గత నాలుగు రోజుల క్రితం ఊరు వెళ్లి తిరిగి సోమవారం రోజు ఇంటికి రాగా ఇంటికి వేసిన తాళాలు పగలకొట్టి ఉన్నాయి. బీరువా తాళాలు సైతం పలుగ కొట్టి ఉండటం వలన అవాక్కైన ఆవిడ వెంటనే 100 కాల్ చేయగా వెంటనే స్పందించిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకోవడం జరిగింది. ఈ చోరీలో 5 తులాల బంగారం నల్లపూసల దండ, నాలుగు సెట్ల చెవి కమ్మలు, మాటీలు, రెండు ఉంగరాలు ఆభరణాలు, 35 తులాల వెండి నాలుగు జతల వెండి పట్టీలు, వెండి మొలతాడు, వెండి కుంకుమ భరణి, తదితరులు, ఒక లక్ష 30 వేల రూపాయల నగదు చోరీకి గురైనట్లు గరిడేపల్లి ఏఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హాలియా పురపాలక కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహణ



**హాలియా, మార్చి 2 జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని సోమవారం ఉదయం హాలియా పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కొనియాడారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు గౌని రాజారమేష్, 11వ వార్డు సభ్యుడు డి. ప్రసాద్ బాబు, 2వ వార్డు సభ్యుల సలహాదారు నకిరెకంటి సైదులు, 5వ వార్డు సభ్యుల సలహాదారు కరుణాసాగర్, 12వ వార్డు సభ్యుల సలహాదారు ఎడవెల్లి రంజిత్, పుర ప్రముఖుడు గడ్డం రమణయ్యతో పాటు పురపాలక కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## భువనగిరి ఎంఆర్ఓగా జగన్ బాధ్యతల స్వీకారం దేవస్థానం ఆశీస్సులతో శుభాకాంక్షలు



**భువనగిరి పట్టణం, మార్చి 2 జనంసాక్షి:** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎనగండ్ల సుధాకర్ ఆధ్వర్యంలో, భువనగిరి ఎంఆర్ఓగా జగన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హోదాలోనూ ఉన్న జగన్ గారిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ఉపప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ మూర్తి అయ్యగారు మరియు అరుణ్ అయ్యగారు ఎంఆర్ఓ గారిని ఆశీర్వదించి, స్వామివారి ప్రసాదం అందజేశారు. యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని, కొత్త బాధ్యతల్లో విజయవంతంగా పనిచేయాలని శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పారదర్శక సేవలు అందిస్తూ, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## హాలియా హైస్కూల్లో ఘనంగా ముడుంబై రామానుజాచార్యుల 76వ జయంతి

**హాలియా, మార్చి 2 జనంసాక్షి:** ముడుంబై రామానుజాచార్యుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, హాలియా ఉన్నత పాఠశాల ప్రథమ ప్రధానోపాధ్యాయులు కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యుల 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. 1985?86 విద్యాసంవత్సరం నుండి 1992?93 విద్యాసంవత్సరం వరకు చదువుకున్న తొలి ఎనిమిది తరగతుల పూర్వ విద్యార్థులు సోమవారం హాలియా ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు లేని 26 మంది పేద విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుకరించారు. పదో తరగతి పరీక్షలు రాయబోయే 74 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ముడుంబై రామానుజాచార్యుల విద్యా సేవలను వక్తలు కొనియాడుతూ, ఆయన చూపిన మార్గం విద్యార్థులకు ఎల్లప్పుడూ ఆదర్శమని పేర్కొన్నారు. నాటి ఉపాధ్యాయులు నరసింహారావు, హనుమంతరావు, ప్రభాకర్ రావు, సత్యనారాయణ రాజు, సంధ్యారాణి పాల్గొని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.

కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుకుడాల ఆంజనేయులు, కోశాధికారి మర్రెడ్డి నాగిరెడ్డి, షేక్ జలీల్, కాకునూరి వెంకటేశం, నక్క శేఖర్, వెంకట్ నారాయణ రెడ్డి, ఆంజనేయులు, షేక్ అబ్బాస్, జగినీ మధుసూదన్, చవ్వకుల రాజు, షేక్ షరీఫ్, యాద సత్యనారాయణ, వాడాల వెంకటయ్య, మహమ్మద్ హుస్సేన్, వెంకయ్య, కరుణాసాగర్,



కొమ్మనబోయిన చంద్రశేఖర్, గంజి శ్రీనివాస్, మద్దెల ప్రసాద్, ఆదిరెడ్డి, అబ్దుల్, రంగ నాయక్, యాద సతీష్, రవీంద్ర చారి, వెంకటేశ్వర్లు, రమేష్, కృష్ణంరాజు, హమీద్, కొండలు, ఎల్లయ్య, శ్రీదేవి, గంజి భాగ్యలక్ష్మి, భానుశ్రీ, లావణ్య, శోభారాణి, ఒంటెద్దు లక్ష్మి, బిక్షపమ్మ, గీత, ప్రమీల, వసంత తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ లకు సోషల్ మీడియా వారియర్స్ తరపున సన్మానం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డులలో గెలిచిన కౌన్సిలర్స్ లను హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున సోమవారం కౌన్సిలర్స్ లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన హుజూర్ పట్టణ కౌన్సిలర్స్ 15వ వార్డు నల్లగొండ సుజాత శ్రీనాథ్, 16వ వార్డు చిట్టిపోతుల భద్రమ్మ, 17వ వార్డు బెల్లంకొండ సంధ్య అమర్, 7వ వార్డు వల్లెపు నాగరాజు లను కలిసి వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు అభిమల్ల నాగరాజు , ముళ్ళ గోపాలకృష్ణ మెరిగ వంశీ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### 11 మంది డ్రైవర్లకు భారీ జరిమానా




**మాడుగులపల్లి, మార్చి 2 (జనంసాక్షి ):** రహదారి నిబంధనలు ఉల్లంఘించి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మాడుగులపల్లి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 11 మంది ట్రక్కులు కంటైనర్ల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. పట్టుబడిన ఈ 11 మంది నిందితులను సోమవారం మిర్యాలగూడలోని ఏడీఎం కోర్టులో మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. కేసును విచారించిన మేజిస్ట్రేట్ వరుణ్ తేజ్ , నిందితులు సేవించిన మద్యం మోతాదును బట్టి జరిమానాలను విధిస్తూ తీర్పునిచ్చారు. 100 ఎం జి /100ఎం ఎల్ కన్నా తక్కువ ఆల్కహాల్ శాతం ఉన్న వారికి: రూ. 2,500/- చొప్పున జరిమానా. 100 ఎంజి /100 ఎం ఎల్ కన్నా ఎక్కువ ఆల్కహాల్ శాతం ఉన్న వారికి: రూ. 5,000/- చొప్పున జరిమానా విధించారు ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు మద్యం సేవించడం వల్ల పెను ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోయే అవకాశం ఉందని వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణ నష్టాన్ని నివారించాలని కోరారు.

## తుమ్మలపల్లిలో కనులపండువగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం

### భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు

**చండూరు, మార్చి 02 (జనంసాక్షి)** నల్లగొండ జిల్లా చండూరు మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు-అరుణ దంపతులు, కోడి బ్రదర్స్ దంపతులు ఈ వేడుకకు హాజరయ్యారు. వారు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు. పండితుల మంత్రోచ్ఛారణలతో, శాస్త్రోక్తమైన విధివిధానాలతో రామలింగేశ్వర స్వామి కళ్యాణం అట్టహాసంగా సాగింది. భక్తులు సమర్పించిన తలంబ్రాలతో స్వామివారి కళ్యాణ ఘట్టం కనులవిందుగా సాగింది. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా నాయకులు కోరుకున్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య-రామలింగారెడ్డి, ఆలయ ఈ.వో నాగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, తుమ్మలపల్లి సర్పంచ్ బోయపల్లి రాజు, ఉప సర్పంచ్ నిర్మల-లక్ష్మయ్య పాల్గొన్నారు. మరియు ప్రముఖులు ఎత్తపు మధుసూదన్ రావు, మాజీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డితో పాటు ఆలయ అర్చకులు కారువంగా నరసింహ శర్మ, తిరుపతయ్య శర్మ, శంకర శర్మ, గిరి ప్రసాద్ శర్మ, హరి ప్రసాద్ శర్మ తదితరులు కళ్యాణాన్ని జరిపించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శిం చుకుని పునీతులయ్యారు. భక్తుల నమ్మకా నికి నిలయమైన రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు తుమ్మలపల్లిలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

